News Daily

ఎడిటర్ : B. ఉపేందర్

cknews7484@gmail.com

Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :79 | ఖమ్మం | మంగళవారం, మే 6, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?

- అప్పులు పుడ్తలేవు.. స్వీయ నియంత్రణే దీనికి పరిష్కారం
- ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండాల్సిన బాధ్యత మీకు లేదా?
- ప్రజలపై యుద్ధం చేసినోళ్లెవరూ బాగుపడలే
- కొత్త కోరికలతో ధర్నా చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతది
- ప్రభుత్వాన్ని అస్థిర పర్చాలనే రాజకీయ కుట్రలో భాగం కావద్దు
- తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించవద్దు
- ఉద్యోగ సంఘాలకు ముఖ్యమంత్రి రేవంత్ సూచన



హైదరాబాద్: ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారు? అని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. "ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం.

వివరాలు 2లో..




## తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం..

### తెలంగాణలో రూ.2 లక్షల కోట్ల హైవే పనులు

- రాబోయే 3-4 ఏళ్లలో ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళిక
- ప్రస్తుతం రూ. లక్ష కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం
- 2014 నుంచి రెట్టింపైన జాతీయ రహదారుల పొడవు
- కీలక ఎక్స్‌ప్రెస్‌వేలతో తగ్గనున్న ప్రయాణ సమయం, పెరగనున్న ఉపాధి

రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు రూ. లక్ష కోట్ల విలువైన కొత్త గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే హైవే ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయని గడ్కరీ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పుంజుకుంటుందని, యువతకు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయని, రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. రద్దీ తగ్గడం, తక్కువ ఖర్చుతో ప్రయాణం సాధ్యపడటం, లాజిస్టిక్స్ సామర్థ్యం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని,

వివరాలు 2లో..

## చంపేస్తామంటూ మహమ్మద్ షమీకి బెదిరింపులు




- ఉత్తరప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సోదరుడు
- కోటి రూపాయలు డిమాండ్ చేసినట్లు వెల్లడి
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

వివరాలు 2లో..

## అదే జరిగితే పూర్తి స్థాయి సైనిక శక్తితో బదులిస్తాం



- పహల్గామ్ దాడి తర్వాత భారత్-పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు
- సార్వభౌమత్వానికి ముప్పు వస్తే పూర్తి సైనిక శక్తితో స్పందన: పాక్ ఆర్మీ చీఫ్ మునీర్
- ప్రాంతీయ శాంతి కోరుకుంటున్నాం, కానీ రక్షణలో రాజీ లేదు: మునీర్
- భారత్ సైనిక చర్యకు సిద్ధమవుతోందని పాక్ ఆరోపణ

వివరాలు 2లో..



## యుద్ధ సన్నద్ధత పెంచుదాం

- దాడుల్ని ఎదుర్కోవడంపై అన్ని రాష్ట్రాల్లో రేపు మాక్ డ్రిల్
- సురక్షితంగా ఉండటంలో ప్రజలకు శిక్షణ ఇవ్వండి
- రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ ఆదేశం
- ప్రధానితో రక్షణ శాఖ కార్యదర్శి భేటీ
- పాక్‌కు మరో ఆనకట్ట నుంచి నీరు నిలిపివేత
- ఇంకో క్షిపణిని పరీక్షించిన దాయాది దేశం
- దౌత్యయత్నాల్లో ఇరాన్
- మేం పాకిస్థాన్ పక్షమే: చైనా

పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి తప్పిదం చేసినవారికి, ఘోర కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని చావుదెబ్బ తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకోబోతున్నారా? దాయాది పీచమణిచేలా కొరడా ఝుళిపించనున్నారా?.. వేగంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. అన్ని రాష్ట్రాల్లో యుద్ధ అప్రమత్తతకు కేంద్రం పిలుపునివ్వడం దీనికి బలాన్ని చేకూరుస్తోంది. గగనతల దాడుల గురించి హెచ్చరించే సైరన్ల వ్యవస్థ పనిచేసేలా చూడాలని, ఇతరత్రా స్వీయంక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్ర హోంశాఖ సోమవారం అన్ని రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనేదానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు ఈ నెల 7న (బుధవారం) మాక్‌డ్రిల్ నిర్వహించాలని కోరింది. అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్‌ఎస్‌ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో

వివరాలు 2లో..

## అమెరికాకు కేసీఆర్ ఫ్యామిలీ!

### పాస్ పోర్టు రెడీ చేసుకున్న మాజీ సీఎం

- ఈ నెల 16న వెళ్లనున్న ఎమ్మెల్సీ కవిత
- 22వ తేదీ తర్వాత మాజీ మంత్రి కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీ అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతోంది. వివిధ పనుల మీద వాళ్లు అమెరికా వెళ్లనున్నారు. హిమాన్షు గ్రాడ్యుయేషన్ డే కోసం గులాబీ బాస్ అమెరికా వెళ్లారని తెలుస్తోంది. ఇందుకోసం కేసీఆర్, తన సతీమణి శోభతో కలిసి ఈ ఏడాది ఫిబ్రవరిలో సికింద్రాబాద్ పాస్

వివరాలు 2లో..



## చెప్పులు విడిచి ధాన్యం కల్లాలలో నడిచిన మంత్రి నాదెండ్ల

- అకాల వర్షాలతో తడిసిన ధాన్యంపై మంత్రి నాదెండ్ల మనోహర్ క్షేత్రస్థాయి పరిశీలన
- కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ రూరల్ మండలాల్లో పర్యటన
- రైతులతో నేరుగా మాట్లాడి, ప్రభుత్వ అండపై భరోసా కల్పించిన మంత్రి
- ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని, దళారుల బారిన పడొద్దని హితవు

వివరాలు 2లో..



## ఆర్టీసీ సమ్మె వద్దు

### ఉద్యోగులకు యాజమాన్యం బహిరంగ లేఖ



- సమ్మెకు సిద్ధమవుతున్న ఉద్యోగులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం బహిరంగ లేఖ
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టీకరణ
- పీఆర్సీ, డీఏ, ఆర్పీఎస్ బాండ్లు చెల్లించామని గుర్తుచేసిన యాజమాన్యం
- సమ్మె సంస్థకు, ఉద్యోగులకు నష్టం చేకూరుస్తుందని, విరమించుకోవాలని విజ్ఞప్తి
- సమ్మె పేరుతో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరిక

వివరాలు 2లో..

## బీజేపీకి ఇన్నాళ్లకు జ్ఞానోదయం అయ్యింది

- కులగణనపై కేంద్రం నిర్ణయం రాహుల్ గాంధీ విజయమన్న షర్మిల
- సామాజిక న్యాయం కోసమే తమ డిమాండ్ అని స్పష్టీకరణ
- బీజేపీ మత గణనకే ప్రాధాన్యమిస్తుందని, కులగణనను వ్యతిరేకించిందని ఆరోపణ
- కులగణనపై వెంటనే కాలపరిమితి ప్రకటించాలని డిమాండ్
- రిజర్వేషన్ల పరిమితిపై చర్చ, గణన ఫార్మాట్ వెల్లడించాలని విజ్ఞప్తి

దేశవ్యాప్తంగా కీలకమైన కులగణన అంశంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చిందని, ఇందుకు కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి, రాహుల్ గాంధీ పోరాటమే కారణమని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఆలస్యంగానైనా బీజేపీకి ఈ విషయంలో జ్ఞానోదయం కలిగిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు.

వివరాలు 2లో..





## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

### వైసీపీకి బాలకృష్ణ మాస్ వార్నింగ్

- టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని బాలయ్య హెచ్చరిక
- ఏడాదిలోపే నియోజకవర్గంలో రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టానని వెల్లడి
- టీడీపీ జవాబుదారీతనంతో పనిచేస్తుందని వ్యాఖ్య

వివరాలు 2లో..

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం..

- మొదటి పేజి తరువాయి

తద్వారా రాష్ట్ర మౌలిక సదుపాయాల రంగంలో ఇదో కీలక ముందడుగు అవుతుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని గడ్కరీ స్పష్టం చేశారు. 2014లో తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించే నాటికి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు 2,511 కిలోమీటర్లు ఉండగా, ప్రస్తుతం అది దాదాపు రెట్టింపై 5,000 కిలోమీటర్లకు చేరిందని గడ్కరీ గుర్తుచేశారు. "తెలంగాణలో ఇప్పటికే రూ. 1.5 లక్షల కోట్ల పనులు పూర్తిచేశాం. కానీ ఇది ఆరంభం మాత్రమే. రాబోయే 3-4 ఏళ్లలో మరో రూ. 2 లక్షల కోట్ల విలువైన పనులు చేపడతాం. ఇవి కచ్చితంగా తెలంగాణ రూపురేఖలను మారుస్తాయని నేను విశ్వసిస్తున్నాను," అని ఆయన అన్నారు.

**రాష్ట్రంలో చేపట్టిన కొన్ని కీలక గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టుల వివరాలను గడ్కరీ తెలియజేశారు:**

ఇండోర్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 17,000 కోట్లతో 770 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో తెలంగాణ పరిధిలో 136 కి.మీ. ఉంటుంది. రాష్ట్రంలోని పనులకు (రూ. 4,500 కోట్లు) నూరు శాతం అనుమతులు పూర్తయ్యాయని, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల గుండా వెళ్లే ఈ మార్గం మార్చి 2026 నాటికి పూర్తవుతుందని తెలిపారు. దీనివల్ల ఇండోర్-హైదరాబాద్ ప్రయాణ సమయం 20 గంటల నుంచి 10 గంటలకు తగ్గుతుంది.

సూరత్-చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే: 1,100 కి.మీ.ల ఈ మార్గం తెలంగాణ మీదుగా కూడా వెళ్తుందని, ఇది ఉత్తర-దక్షిణాలను కలుపుతూ కశ్మీర్ నుంచి కన్యాకుమారి కలను నెరవేరుస్తుందని అన్నారు. వచ్చే ఏడాది ఇది పూర్తవుతుందని, తెలంగాణలో 78 కి.మీ. మేర (పొరుగున ఉన్న కర్నూలును కలుపుతూ) ఉంటుందని చెప్పారు. దీనివల్ల సూరత్-చెన్నై మధ్య దూరం 300 కి.మీ., ప్రయాణ సమయం 28 గంటల నుంచి 17 గంటలకు తగ్గుతుంది.

సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే: హైదరాబాద్-విశాఖపట్నం కారిడార్‌లో భాగంగా రూ. 8,000 కోట్లతో 221 కి.మీ.ల ఈ ప్రాజెక్టును చేపట్టారు. ఇందులో 164 కి.మీ. తెలంగాణలోని సూర్యాపేట, ఖమ్మం జిల్లాల గుండా వెళ్తుంది. దీనితో హైదరాబాద్-విశాఖ ప్రయాణ సమయం 12 గంటల నుంచి 6 గంటలకు తగ్గుతుంది.

నాగ్‌పూర్-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వే: రూ. 16,000 కోట్లతో 565 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 401 కి.మీ. (రూ. 13,328 కోట్లు) తెలంగాణలోనే ఉంటుంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల మీదుగా వెళ్లే ఈ మార్గం నాగ్‌పూర్-విజయవాడ మధ్య దూరాన్ని 175 కి.మీ., ప్రయాణ సమయాన్ని 13 గంటల నుంచి 6 గంటలకు తగ్గిస్తుంది.

హైదరాబాద్-పనాజీ కారిడార్: రూ. 20,000 కోట్లతో 563 కి.మీ.ల ఈ ప్రాజెక్టులో 90 కి.మీ. తెలంగాణలోని మహబూబ్‌నగర్, జడ్చర్ల మీదుగా వెళ్లి జాతీయ రహదారి 44ను కలుస్తుంది. ఇది హైదరాబాద్-పనాజీ ప్రయాణ సమయాన్ని 15 గంటల నుంచి 7 గంటలకు తగ్గిస్తుంది. వీటితో పాటు భద్రాచలం, బాసర, మేడారం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానించనున్నట్లు తెలిపారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను కూడా త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టులతో తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు రవాణా మరింత సులభతరం కానుందని అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్, పక్కనున్న జిల్లాల వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన గడ్కరీ, వాటి అభివృద్ధికి నీరు, విద్యుత్, రవాణా, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో (రైతుల ఆత్మహత్యలు అధికంగా ఉన్న చోట) తాను చేపట్టిన నీటి సంరక్షణ పనులను గుర్తుచేస్తూ, తెలంగాణలోని డ్యామ్‌లు, నీటి వనరుల పూడికను ఉచితంగా తీసి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంలో సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, రవాణా ఖర్చు తగ్గింపు లక్ష్యంగా పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరిగితే రవాణా ఖర్చు గణనీయంగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే 'సమరం' అంటే ఎలా?

- మొదటి పేజి తరువాయి

మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా? సమస్య ఉంటే చర్చించుకుందామని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా
అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దాం." అని రేవంత్‌రెడ్డి అన్నారు.
సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం
ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ. 2 కోట్లు, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

# అదే జరిగితే పూర్తి స్థాయి సైనిక శక్తితో బదులిస్తాం

పహల్గామ్ ఉగ్రదాడి ఘటనతో భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశ సార్వభౌమత్వానికి లేదా ప్రాదేశిక సమగ్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లినా పూర్తిస్థాయి సైనిక శక్తితో బదులిస్తామని స్పష్టం చేశారు. రావల్పిండిలోని జనరల్ హెడ్‌క్వార్టర్స్ (జీహెచ్‌క్యూ)లో 15వ జాతీయ వర్క్‌షాప్ కార్యక్రమంలో పాల్గొన్నవారితో మాట్లాడుతూ జనరల్ మునీర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు పాకిస్తానీ మీడియా సంస్థ జియో టీవీ నివేదించింది. "పాకిస్తాన్ ఎక్కడైనా శాంతిని కోరుకుంటుంది. అయినప్పటికీ, పాకిస్తాన్ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు భంగం కలిగితే, దేశ జాతీయ ప్రతిష్ఠను, ప్రజల శ్రేయస్సును కాపాడుకోవడానికి పాకిస్తాన్ పూర్తి బలంతో ప్రతిస్పందిస్తుంది" అని జనరల్ మునీర్ అన్నారు. కశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతమైన పహల్గామ్ సమీపంలో పాకిస్తాన్ మద్దతున్న ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై జరిపిన కాల్పుల్లో 26 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటన అనంతరం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ దాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందని, సరిహద్దు ఉగ్రవాదాన్ని ఇస్లామాబాద్ ప్రోత్సహిస్తోందని భారత్ తీవ్రంగా ఆరోపించింది. దీనికి ప్రతిగా దౌత్య సంబంధాలను తగ్గించుకోవడం, కీలకమైన సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం, ప్రధాన రహదారి సరిహద్దును మూసివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. మరోవైపు, పహల్గామ్ దాడి తర్వాత భారత్ తమపై సైనిక చర్యకు సిద్ధమవుతోందని తమ వద్ద 'విశ్వసనీయమైన నిఘా సమాచారం' ఉందని పాకిస్తాన్ అంతకుముందు ఆరోపణలు చేసింది. ఇదే సమావేశంలో, జనరల్ మునీర్ బలూచిస్తాన్‌లో నెలకొన్న అంతర్గత భద్రతా సమస్యలు, అభివృద్ధి సవాళ్ల గురించి కూడా ప్రస్తావించారు. "బలూచ్ గుర్తింపు ముసుగులో తమ స్వార్థపూరిత అజెండా కోసం ఉగ్రవాద చర్యలకు పాల్పడే గ్రూపులు బలూచ్ గౌరవానికి, దేశభక్తికి మచ్చ తెస్తున్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ప్రజల పూర్తి మద్దతుతో సాయుధ దళాలు, భద్రతా ఏజెన్సీలు ఉగ్రవాద భూతాన్ని పూర్తిగా అణిచివేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# అమెరికాకు కేసీఆర్ ఫ్యామిలీ!

- మొదటి పేజి తరువాయి

పోర్టు కార్యాలయానికి వెళ్లారు. డిప్లమాట్ పాస్ పోర్టును జనరల్ కేటగిరీకి మార్చుకున్నారు. ఆతర్వాత ఇటీవలే గచ్చిబౌలిలోని అమెరికా కాన్సులేట్ కు వెళ్లి వీసా కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్ కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్య ప్రస్తుతం అమెరికాలోనే విద్యాభ్యాసం చేస్తున్నారు. వాళ్లను చూసేందుకు, కొద్ది రోజుల పాటు గడిపేందుకు కేసీఆర్ తన సతీమణి శోభతో కలిసి అమెరికా వెళ్తారని ప్రచారం జరుగుతోంది. అయితే హిమాన్షు గ్రాడ్యుయేషన్ డేకు వెళ్లారని ఓ వైపు ప్రచారం జరుగుతుండగా.. అది సరికాదని హిమాన్షు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యేందుకు ఇంకా సమయం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో కేసీఆర్ అమెరికా టూర్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**22 తర్వాత కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ఈ నెల 22వ తేదీ తర్వాత అమెరికా వెళ్లబోతున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాసెస్ దాదాపు పూర్తయింది. ఇటీవలే జిమ్ లో వర్కవుట్ చేస్తూ స్వల్పంగా గాయపడ్డ కేటీఆర్ ప్రస్తుతం రెస్టు లో ఉన్నారు. జూన్ 2వ తేదీన అమెరికాలో ప్రవాస తెలంగాణ వాసులు నిర్వహించే రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు.

**16న ఎమ్మెల్సీ కవిత**

ఈ నెల 16న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు వెళ్లనున్నారు. తమ కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి కవిత
దంపతులు హాజరుకానున్నారు. విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు అనుమతి ఇవ్వడంతో? ఆమె ఈ నెల 16 నుంచి 23 వరకు అమెరికాలో పర్యటించనున్నారు. తమ కుమారుడు ఆదిత్య గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. లిక్కర్ స్కాం కేసులో నిందితురాలిగా ఉన్న కవిత విదేశీ పర్యటన కోసం ఢిల్లీలోని రౌజ్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు నుంచి అనుమతి కూడా తీసుకున్నారు.

# యుద్ధ సన్నద్ధత పెంచుదాం

- మొదటి పేజి తరువాయి

పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. వైమానిక దాడులు జరిగితే.. ఎలా వ్యవహరించాలి? ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారికి ఎలాంటి సూచనలు చేయాలి? సైరన్ ఇచ్చి ఎలా అప్రమత్తం చేయాలనే అంశంపై మాక్‌డ్రిల్ చేయాలని పేర్కొంది. కీలకమైన కర్మాగారాలు, ఇతర వ్యవస్థల్ని బయటకు కనిపించనివ్వకుండా చేయగలగడంబీ హుటాహుటిన ప్రజల్ని తరలించే మార్గాలను సిద్ధం చేయడంపై ప్రణాళికల్ని తాజాపరచాలని సూచనలు చేసింది. సంక్లిష్ట, సరికొత్త సవాళ్లు ఎదురవుతున్న తరుణంలో పౌరరక్షణ సన్నద్ధత పూర్తిస్థాయిలో ఉండాలని పేర్కొంది. బంకర్లు, కందకాలను శుభ్రపరచుకోవాలని తెలిపింది. పాకిస్థాన్ సైతం అణుబాంబు బూచి చూపుతూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. క్షిపణి పరీక్షలతో కవ్వింపులకు పాల్పడుతోంది.

**హాట్‌లైన్, కమ్యూనికేషన్లు జాగ్రత్త**

పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయొచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో హోంశాఖ స్పందన గమనార్హం. పాక్ ప్రతిదాడికి దిగితే ఏం చేయాలనేదానిపై ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తున్నట్లు కనబడుతోంది. హాట్‌లైన్, వాయుసేనతో రేడియో కమ్యూనికేషన్లు పనిచేసేలా చూసుకోవాలని, కంట్రోల్ రూంల పనితీరును సమీక్షించుకోవాలని కూడా ఆదేశించడం గమనార్హం. త్రివిధ దళాల ఉన్నతాధికారులు గత రెండ్రోజుల్లో ప్రధానితో భేటీ కాగా తాజాగా రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ ఆయనతో సమావేశమయ్యారు. నీటిసరఫరా పరంగానే కాకుండా ఆర్థికంగానూ పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.

సింధు నదీజలాలను నిలిపివేయడంతో మొదలైన చర్యలు ఆ తర్వాత బగలిహార్ జలాశయానికి విస్తరించగా తాజాగా సలాల్ జలాశయం నుంచీ నీరు అందించకూడదని నిర్ణయించింది. పాకిస్థాన్‌కు నిధుల్ని నిలిపివేయాలని ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)కు కేంద్రం విజ్ఞప్తి చేసింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత ప్రధాని మోదీతో ఫోన్లో మాట్లాడి.. ఉగ్రవాదంపై పోరుకు పూర్తి మద్దతు ప్రకటించారు. జపాన్ కూడా ఇదే మాట చెప్పింది. చైనా మాత్రం పాక్ పక్షాన ఉంటామంది. యుద్ధం పరిష్కారం కాదని, సంయమనం పాటించాలని భారత్-పాక్‌లకు ఐరాస సూచించింది.

**ఆరు ప్రాజెక్టులు వేగవంతం**

పహల్గాం ఉగ్రదాడిపై భారత్ నిశ్శబ్దంగా ప్రతీకార చర్యలు మొదలుపెట్టింది. జలవిద్యుదుత్పత్తికి ఉద్దేశించిన బగలిహార్, సలాల్ జలాశయాల్లో తొలిసారిగా పూడికతీత పనులు చేపట్టింది. ఇలాంటి ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో అరడజనుకు పైగా ఉన్నాయి. వాటిలోనూ పూడికతీత చేపడితే పాకిస్థాన్‌కు నీరు వెళ్లడం మరింత తగ్గుతుంది. జమ్మూకశ్మీర్‌లో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కేంద్రం నిర్ణయించింది. సింధు జలాల ఒప్పందం నిలిపివేయడంతో ఇప్పుడు పాక్‌తో సంబంధం లేకుండానే ఈ ప్రాజెక్టుల్లో పూడికతీత పనులను భారత్ చేపట్టింది. జమ్మూకశ్మీర్ ప్రాంతంలో గతంలో నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని కేంద్రం భావిస్తోంది. ఒప్పందం అమల్లో లేకపోవడం వల్ల పాక్‌తో సంబంధం లేకుండా మన ప్రాజెక్టుల్లో ఇష్టం వచ్చిన మార్పులు చేసుకోవచ్చని కేంద్ర జల సంఘం మాజీ అధిపతి కుష్వీందర్ వోహ్రా పేర్కొన్నారు.

**ఆర్థికంగానూ అష్ట దిగ్బంధం!**

ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) అధ్యక్షుడు మసాటో కాందతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటలీలోని మిలన్‌లో సమావేశమయ్యారు. ఉగ్రవాద కార్యకలాపాలకు వేదికగా మారిన పాకిస్థాన్‌కు నిధుల కేటాయింపును తగ్గించాలని కోరినట్లు సమాచారం. అయితే ఈ వార్తలను ఆర్థికమంత్రిత్వ శాఖ ఆ తర్వాత తోసిపుచ్చడం గమనార్హం.

**పాక్ మరోసారి క్షిపణి పరీక్ష**

మరోసారి క్షిపణి ప్రయోగంతో పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. 'ఇండస్' కసరత్తులో భాగంగా భూతలం నుంచి భూతలంపైకి
ప్రయోగించిన ఈ క్షిపణి 120 కి.మీ. దూరంలోని లక్ష్యాన్ని చేరుకోగలదు. బలగాల సన్నద్ధతను, కచ్చితత్వం సహా కీలక వ్యవస్థల పనితీరును ధ్రువీకరించుకోవడమే ఈ పరీక్ష లక్ష్యమని పాక్ తెలిపింది. పాక్ ప్రభుత్వ, సైనికాధికారులు వివిధ పార్టీలతో సమావేశం నిర్వహించి, తమపరంగా సన్నద్ధతను వివరించారు. భారత్ గానీ "దుస్సాహసానికి" ఒడిగడితే దానికి దీటైన సమాధానం ఇచ్చేందుకు అండగా నిలుస్తామని పార్టీలు హామీ ఇచ్చినట్లు డాన్ పత్రిక తెలిపింది.

## రాయలసీమ గడ్డ నా అడ్డా... ఖబడ్దార్

రాయలసీమ గడ్డ తన అడ్డా అని... సీమ జోలికి వచ్చినా, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వచ్చినా సహించేది లేదని హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వైసీపీ నేతలను తీవ్రం గా హెచ్చరించారు. ఈరోజు హిందూపురం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలకు ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. తన పర్యటనలో భాగంగా హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను బాలకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు హిందూపురం రెండో పుట్టినిల్లు లాంటిదని గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు జవాబుదారీగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికత కలిగిన నాయకుడని కొనియాడారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తి కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేయించినట్లు బాలకృష్ణ తెలిపారు. నియోజకవర్గ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ. 136 కోట్లతో సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని వెల్లడించారు. త్వరలోనే మున్సిపాలిటీ పరిధిలో అధునాతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 1984లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో తూముకుంట వద్ద పారిశ్రామిక వాడను
ఏర్పాటు చేశారని, ఆ విషయాన్ని హిందూపురం ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. వీలైతే అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలని... విమర్శలు చేయడం మానుకోవాలని వైసీపీకి హితవు పలికారు.

## చంపేస్తామంటూ మహమ్మద్ షమీకి బెదిరింపులు

భారత క్రికెట్ జట్టు స్టార్ పేసర్ మహ్మద్ షమీకి బెదిరిం పులు రావడం తీవ్ర కలకలం రేపింది. షమీని చంపేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్ ద్వారా బెదిరించడమే కాకుండా, రూ. 1 కోటి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై షమీ తరఫున అతడి సోదరుడు హసీబ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షమీ సోదరుడు హసీబ్ ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు చేపట్టిన సైబర్ క్రైమ్ పోలీసులు, రాజ్‌పుత్ సిందార్ అనే వ్యక్తి పేరుతో ఉన్న ఈమెయిల్ ఐడీ నుంచి ఈ బెదిరింపు సందేశాలు వచ్చినట్లు గుర్తించారు. తదుపరి విచారణ కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.
ఈ బెదిరింపుల వెనుక ఉన్న కారణాలు, నిందితుల పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఇటీవల గౌతమ్ గంభీర్‌కు కూడా ఇలాంటి బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. 'నిన్ను చంపేస్తాం' అంటూ రెండుసార్లు వేర్వేరు ఈమెయిల్స్ రావడంతో గంభీర్ ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. షమీ ప్రస్తుతం ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తరఫున ఆడుతున్నారు.

## బీజేపీకి ఇన్నాళ్లకు జ్ఞానోదయం అయ్యింది

- మొదటి పేజి తరువాయి

ఈ క్రెడిట్ మొత్తం రాహుల్ గాంధీకే దక్కుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయాన్ని స్థాపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేస్తోందని షర్మిల గుర్తుచేశారు. కులాల వారీగా గణాంకాలు సేకరించిన తర్వాత, అవసరమైతే రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని కూడా రాహుల్ గాంధీ సూచించారని తెలిపారు. వాస్తవానికి ప్రతి పదేళ్లకు ఒకసారి జనగణనతో పాటు కులగణన కూడా జరగాల్సి ఉందని, 1951 నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతోందని, చివరిసారిగా 2011లో జరిగిందని ఆమె వివరించారు. 2021లో జరగాల్సిన జనగణనతో పాటు కులగణనను కూడా బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. తమ పార్టీ నిరంతర ఒత్తిడి కారణంగానే ఇప్పుడు కేంద్రం ఈ దిశగా అడుగులు వేయాల్సి వచ్చిందని షర్మిల స్పష్టం చేశారు. కులగణన చేపట్టడం అనేది బీజేపీ ప్రాథమిక సిద్ధాంతాలకు వ్యతిరేకమని షర్మిల విమర్శించారు. బీజేపీ ఎజెండా మతాల ఆధారంగా గణన చేసి, ప్రజల మధ్య చిచ్చు పెట్టడమేనని ఆరోపించారు. కులగణన జరిగితే తమ మత గణన రాజకీయాలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతోనే ఇన్నాళ్లూ బీజేపీ దీనికి అంగీకరించలేదని విమర్శించారు. తెలంగాణ, కర్ణాటక వంటి రాష్ట్రాలు కులగణన దిశగా అడుగులు వేయడం, దేశవ్యాప్తంగా దీనికి డిమాండ్ పెరగడంతో బీజేపీపై రాజకీయ ఒత్తిడి పెరిగిందని, అందుకే ప్రస్తుత నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని విశ్లేషించారు. ఈ పరిణామాల నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రక్రియపై తక్షణమే స్పష్టమైన కాలపరిమితితో కూడిన ప్రణాళికను (టైమ్ బాండ్) ప్రకటించాలని షర్మిల డిమాండ్ చేశారు. అదేవిధంగా, రిజర్వేషన్ల పరిమితి అంశంపై దేశవ్యాప్తంగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కులగణనను ఏ పద్ధతిలో, ఏ ఫార్మాట్‌లో నిర్వహించబోతున్నారో పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఆర్టీసీ సమ్మె వద్దు

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) సిబ్బంది సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో, సంస్థ యాజమాన్యం ఉద్యోగులను ఉద్దేశించి ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. సమ్మె ఆలోచనను విరమించుకోవాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వ, ఆర్టీసీ ఆర్థిక పరిస్థితులను వివరిస్తూనే, ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చింది. సమ్మె పేరుతో ఉద్యోగుల పట్ల బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. సంస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను లేఖలో ప్రస్తావిస్తూనే, ఉద్యోగుల సంక్షేమం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అందిస్తున్న నిబద్ధతతో కూడిన సేవల వల్లే టీజీఎస్‌ఆర్టీసీ అభివృద్ధి బాటలో పయనిస్తోందని పేర్కొంది. ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలను ఇప్పటికే అందించినట్లు గుర్తు చేసింది. అలాగే, ఆర్పీఎస్-2013 బాండ్లకు సంబంధించిన రూ. 280 కోట్లను కూడా చెల్లించినట్లు తెలిపింది. గత మూడున్నరేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు అందిస్తున్న విషయాన్ని కూడా లేఖలో ప్రస్తావించింది. టీజీఎస్‌ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి ఉద్యోగులందరికీ తెలిసిందేనని, ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటున్న తరుణంలో సమ్మె చేయడం వల్ల సంస్థతో పాటు ఉద్యోగులకు కూడా తీవ్ర నష్టం వాటిల్లుతుందని యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేసింది. 2019లో జరిగిన సమ్మె, ఆ తర్వాత వచ్చిన కోవిడ్ మహమ్మారి వల్ల ఆర్టీసీ మనుగడే ప్రమాదంలో పడిందని గుర్తు చేసింది. ఉద్యోగుల సమష్టి కృషితోనే ఆ సంక్షోభాల నుంచి బయటపడి, ప్రజల ఆదరణ పొందుతున్నామని, ఈ సమయంలో సమ్మె చేయడం సరికాదని హితవు పలికింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుబడి ఉందని లేఖలో స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారని పేర్కొంది. తల్లిలాంటి ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని, కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చెప్పే మాటలకు ప్రభావితం కావద్దని సూచించింది. సమ్మెకు వెళితే సంస్థతో పాటు ఉద్యోగులకు కూడా తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించింది. ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యతను గుర్తు చేసింది.

## చెప్పులు విడిచి ధాన్యం కల్లాలలో నడిచిన మంత్రి నాదెండ్ల

రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు ప్రభుత్వ అండపై భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసేందుకు ఈ పర్యటన చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉదయం పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రావల్లి గ్రామాల్లో మంత్రి పర్యటించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఇతర అధికారులతో కలిసి కల్లాల్లో ఆరబోసిన, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల కాళ్లకు ధరించిన చెప్పులు విడిచి కల్లాల్లో నడిచారు. తద్వారా, చెప్పులతో ధాన్యం తొక్కకూడదన్న రైతుల సెంటిమెంట్ ను గౌరవించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం వల్ల రైతులకు కలిగిన నష్టాన్ని ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని, ప్రతి రైతునూ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్" సిద్ధాంతం.

- మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి.
- అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 05,** కొత్తగూడెం పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూటించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గౌనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫైనాన్స్ ఆగడాల నుంచి మమ్మల్ని కాపాడండి అని ఎమ్మెల్యే రాందాస్ కి వినతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 05,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీ గ్రామ పంచాయతీ లోని ప్రజలు మైక్రో ఫైనాన్స్ వసూలు చేసే అధిక వడ్డీల నుంచి మమ్మల్ని రక్షించండి అని చెప్పి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నీ కలిసి వేడుకోవడం జరిగింది. చదువురాని అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి అధిక వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి దగ్గర నుండి బలవంత వసూలు చేస్తూ, డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఇళ్లమీదకి వచ్చి దౌర్జన్యం చేస్తూ ఇంట్లో సామాన్లని ఎత్తుకెళ్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నటువంటి మైక్రో ఫైనాన్స్ ఆగడాలని అరికట్టాలని ఎమ్మెల్యే రామదాసు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఫోన్ చేసి రామాంజనేయ కాలనీ గ్రామ పంచాయతీ ప్రజల పరిస్థితిని వివరించి వారికి తక్షణమే న్యాయం చేయాలని చెప్పి ఎస్పి రోహిత్ రాజుని కోరరూ

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సంక్షేమ పథకాలు సద్వినియోగ పరచుకోవాలి.



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 05,** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వస్శక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

సోమవారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు 19 లక్షల 80,000 సబ్సిడీతో 33 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 33 లక్షల కాస్ట్ తో శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు.

యూనిట్ ఏర్పాటుకు33 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 19,80,000 లక్షలు సబ్సిడీ మరియు 3,30,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 9,90,000 అందించడం తో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న ఇటుకలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి కాంట్రాక్టర్స్ తాపీ మేస్త్రీలతో సత్సంబంధాలు పెట్టుకొని సకాలంలో వారికి ఇటుకలు సరఫరా చేయాలని, దీనికి కావలసిన ముడి సామాన్లు సరసమైన ధరలకు కొనుగోలు చేసి మన్నికైన ఇటుకలు తయారు చేయాలని అన్నారు. అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణము ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడవడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి మక్కువ చూపుతారని అన్నారు.

ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు ఉబ్బా కమలమ్మ, భద్రమ్మ, తిరుపతమ్మ, కార్తీక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు.






- లక్ష్మీదేవి పల్లి పంచాయతీలో జి ప్లస్ త్రీ జోరు.
- అక్రమ నిర్మాణాలకు అండగా పంచాయతీ మండల అధికారులు.
- జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులు.
- కొన్ని పంచాయతీల లో నోటీసులుతో సరిపెడుతున్న వైనం.
- నేటి వరకు నోటీసులు కూడా అందజేయని సెక్రటరీ.
- జి ప్లస్ త్రీ నిర్మాణానికి సహకరించిన ఎంపీ ఓ సెక్రెటరీల పై చర్యలు తీసుకోవాలి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 05,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలంలో నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాల జోరు మండల పంచాయతీ అధికారుల అండదండలతో ఊపందుకుంది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ లక్ష్మీదేవి పల్లి పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి ప్రక్కన చాతకొండ రోడ్డులో అక్రమ జి ప్లస్ త్రీ నిర్మాణాలు మండల కార్యాలయం పక్కనే బహుళ అంతస్తుల నిర్మాణాలు ఊపందుకున్నాయి. అక్రమ నిర్మాణాలని ఆపాల్సిన అధికారులు వారికి అండగా నిలుస్తూ జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తయ్యే వరకు సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. గత కొన్ని రోజులుగా జర్నలిస్టు జి ప్లస్ త్రీ నిర్మాణాలకు సంబంధించి పూర్తి సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శి మండల ఎంపీఓని అడిగినప్పటికీ కాలయాపన చేస్తున్నారు తప్ప నేటి వరకు ఇవ్వకపోవడం చూస్తుంటే జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు వారి అండ ఏ విధంగా ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. ఇంత పెద్ద అక్రమ నిర్మాణం జరుగుతున్న ఎంపీ ఓ కు కానీ పంచాయతీ కార్యదర్శి కానీ కనిపించ లేదంటారా లేదా ఇంకా ఏమైనా జరిగింటుందా అని చర్చించుకుంటున్న ప్రజలు. జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణానికి సహకరించుతున్న ఎంపీ ఓ పంచాయతీ కార్యదర్శిల పై చర్యలు తీసుకోవాలనీ కోరుతున్న ప్రజలు. అనుమాతులు లేకుండా నిర్మాణం మొదలుపెట్టిన మొదలుకొని జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తికా వచ్చేవరకు అనగా కొన్ని నెలలుగా నిర్మాణం జరుగుతున్న అడ్డుకోకుండా నోటీసులు కూడా అందజేయకుండా ఏం చేస్తున్నట్టు తెలియాల్సిన ప్రశ్న . ప్రధాన రహదారుల ప్రక్కనే జి ప్లస్ త్రీ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారుల కంటపడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఈ మధ్యనే అక్రమ నిర్మాణాలు భద్రాచలంలో కూలి అమాయకులు బలైన సంఘటన కళ్ళముందే కదలాడుతుంది. నేడు లక్ష్మీదేవిపల్లిలో పునరావృత్తం అయితే పరిస్థితి ఏంటి. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మండల పంచాయతీ అధికారులు చేయవలసిన పనులు చేయకుండా జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ వారి నిర్మాణ పనులన్నీ పూర్తయ్యే విధంగా సహకరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జి ప్లస్ త్రీ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

## పంజాల వారి పెండ్లి కి స్థానిక ఎమ్మెల్యేని ఆహ్వానించిన వేములకొండ గ్రామ పెద్దలు.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన పంజాల కుటుంబ సభ్యులు , పంజాల వారి మేనకోడలు యమునా పెళ్లికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి శుభలేఖ పత్రం అందజేసి పెళ్లికి ఆహ్వానించినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ ఎస్ కె రసూల్ మాజీ ఎంపీటీసీ సమరామిరెడ్డి మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం మరియు పంజాల వారి కుటుంబ సభ్యులు.

## చెన్నకేశవ స్వామి జాతరకు రావలసిందిగాఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం లో శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు గౌరవనీయులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ,ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టె డి.జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజ సింహం చార్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండిరవికుమార్, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ ఎంపిటిసి పోయిలపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మత్స్య కార్మిక సంఘంకార్యదర్శి పిట్టల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వము ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలి.

ప్రతి గ్రామంలో వీధి కుక్కల పైన ప్రభుత్వం చర్య తీసుకోవాలి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామంలో దేశ బోయిన నరసింహ తండ్రి ముత్యాలు గారి మేకలను రాత్రి సమయంలో వీధి కుక్కలు దొడ్డిమీద ఎగబడి నాలుగు మేక పిల్లలను కొరికి చంపేసినాయి.

మిగతా నాలుగు మేకపిల్లను బాగా కొరికి వదిలిపెట్టినవి కావున ఇట్టి విషయాన్ని మండల వెటర్నరీ డాక్టర్ గారికి పత్రికా ద్వారా తెలియపరచనైనది దయచేసి ప్రభుత్వం ఇతనికి ఆర్థిక సాయం చేస్తూ అన్ని గ్రామాలలో వీధి కుక్కలతోని గొర్రెల పెంపకం దారులకు చాలా ఇబ్బంది ఉండి చాలా నష్టం ఏర్పరుస్తున్నావి కావున వీధి కుక్కల నివారణ చర్యలు చేపట్టి గొర్రెల మేకల పశువుల పెంపకం దారులకు జీవనోవృద్ధికి నష్టం కలగకుండా కుక్కలను అరికట్టగలరని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా పనిచేయాలి .

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జర్నలిస్టులకు పిలుపు
- ఇల్లందులో నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,(వెంకటేష్ )మే 5 ,** సమస్య పరిష్కారానికి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి పని పని చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు పట్టణంలోని బుగ్గ వాగు సెంటర్ సమీపంలో ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ ను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప్పకుండా అందుతాయని అన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్న లిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ప్రజల సమస్య లు పరిష్కారం కి మంచి వేదికను ఏర్పాటు చేయడం శుభ సూచికం అన్నారుఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఉపాధ్యక్షుడు నటరాజ్ కోశాధికారి కాపు సురేష్ బాబు ప్రచార కార్యదర్శి సలీం కార్యదర్శి లు జహారాభి ,రాజశేఖర్ . వెంకటేష్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుల తల్లికి చిరు సత్కారం

**సీకే న్యూస్ వేములపల్లి మే5** :వేములపల్లి మండల కేంద్రంలో సోమవారం పుట్టల పరమేష్ వర్ధంతి సందర్భంగ పరమేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిరియం అనాధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అనంతరం మండల కేంద్రానికి సంబంధించినటువంటి పేద విద్యార్థిని పుట్టల ప్రసన్న తన తల్లిదండ్రులు చిన్ననాడే చనిపోయిన కానీ తన నాయనమ్మ చెంతన ఉంటూ పట్టుదలతో చదివి ఈసంవత్సరం విడుదల చేసినటువంటి పదవ తరగతి ఫలితాలలో600 మార్కులకు గాను 564 మార్కులతో ఉత్తీర్ణత సాధించడంతో దానికిగాను పరమేశ్వర ఫౌండేషన్ చైర్మన్ పుట్టల వెంకన్న(కొమ్ము) శాలువాతో సత్కరించి తన చిరు సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పేద విద్యార్థులు ఎక్కడ ఉన్నా కానీ తన ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తానని ఇవే కాకుండా ఏ విధమైన సహాయ సహకారాలు అయినా గాని తమకు తెలియపరిస్తే వెంటనే స్పందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో అమరారపు



తిరుమలేష్,పాల్వాయి సుందర్,పందిరి రవి, పుట్టల మైసయ్య,పుట్టల దినేష్, పుట్టల వెంకన్న,నూకపంగ రమేష్, పుట్టల సైదులు,కోట సుందర్, దైద వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# దేశవ్యాప్తంగా కులగణన నిర్ణయం... సాహసోపేతం.

- బీజేపీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కందుల తానేష్ గౌడ్ .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణనా చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం సహెూసోపేత నిర్ణయం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

# జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ గా సాబీర్ పాషా ఎన్నిక.




అభినందించిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మరియు క్రీడాసంఘాల బాధ్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 05,**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్వర్యం కొత్తగూడెంలోని హెూటల్ లేపాక్షి లో జరిగిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చిఎఫ్ ప్యాట్రన్ గా ఏకగ్రీవం గా ఎన్నుకోవటం జరిగింది. ఈ ప్రతిపాదన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధర్ రెడ్డి ప్రతిపాదించగా అన్ని క్రీడాసంఘాలు ఏకగ్రీవం ఆమోదించటం జరిగింది . ఎన్ఈ సందర్భముగా ఎస్.కె.సాబీర్ పాషా మాట్లడుతూ భద్రాద్రి కొత్తగుడెం జిల్లా లో మంచి ప్రతిభావంతులైన క్రిడాకారులు ఉన్నారని ,జిల్లా లో ఒక్క పెద్ద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించుకోవాలని దానికి షుమారు 46 ఎకరాలు స్తలం అవసరము వుంటుందని తద్వారా అన్నిక్రిడలకు కోచ్ లు ,క్రీడాపరికరాలూ సాధనకు తనవంతు కృషి ఎప్పటికి ఉంటుందని తెలిపారు . ఈ సందర్భములో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యక్షులు డాక్టర్ జీ .యుగంధరెడ్డి , చైర్మన్ కె.మహిధర్ ,వైస్ ప్రెశిడెంట్ వై . వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పి. కాశి హుస్సన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి బరిగెల భూపేష్ కుమార్, మట్టపర్తి రమేశ్, జిల్లా రెజ్లింగ్ గౌరవ అద్యక్షులు నాగ సీతారాములు , జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జాయంట్ సెక్రటరి డి.మల్లికార్జున ,సినియర్ అథ్లెట్ ఎండీ .బాబ్జి ,చిఎఫ్ కోచ్ పి .నగేందర్,జిల్లా తైక్వాండోయ్ కార్యదర్శి ఈ.మొగిలి ,జిల్లా కరాటే సెక్రటరి ఇంద్రాల శ్రీదర్ , జిల్లా కేంద్రం షూటింగ్ సెక్రటరి ఎండీ .అబ్దుల్ నబీ , బాస్కెట్బాల్ కోచ్ బాబు,జిల్లా టేబుల్ టెన్నిస్ జాయంట్ సెక్రటరి రియాజ్ , జిల్లా జూడో అధ్యక్షుడు ఐ.అదినారాయణ , ,జిల్లా వూషూ సెక్రటరి రఘు , జాయంట్ సెక్రటరి రమేశ్ జిల్లా సాఫ్టాల్ జాయంట్ సెక్రటరి ఎం.జస్వంత్ బాక్సింగ్ కోచ్ లు సత్తిబాబు ,ఈశ్వర్ , శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

# వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయాలన్న ఫార్మర్ ఐడి విజృంభణ



**మే 05 (సీ కే న్యూస్) చేగుంట :**వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి పౌరునికి ఆధార్ నెంబరు కేటాయించినట్లు గానే ప్రతి రైతుకూ 11అంకెల విశిష్ట సంఖ్య (యూనికోడ్) ను కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజృంభణ మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి రైతు కలిగి ఉన్న భూములకు సంబందించిన వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసి, రెవెన్యూ శాఖ నుంచి సేకరించిన భూ యాజమాన్య వివరాలను రైతు ఆధార్ సంఖ్య తో అనుసంధానం చేసి రైతుకు ఫార్మర్ ఐడి (రైతు విశిష్ట సంఖ్య) కేటాయిస్తారని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు రైతుకు ఎలాంటి చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని, రెవెన్యూ శాఖ లో ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకుని ఫార్మర్ ఐడి కేటాయిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, రుణ మాఫీ తదితర పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ తో సంబంధం లేదని, కేవలం పీఎం కిసాన్ లబ్దిదారులకు తదుపరి విడత లబ్ధి పొందడానికి కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ నీ ప్రామాణికం చేస్తూ మార్గదర్శకాలు జారీ చేసిందని అన్నారు. రైతు విషిష్ట సంఖ్యను పొందుటకు రైతు తన ఆధార్ కార్డు, భూ యాజమాన్య పాసు పుస్తకం, ఆధార్ తో అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ తీసుకుని మండల కేంద్రం లోని రైతు వేదికలో గల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తెలిపారు. ఈ కార్యక్రమంలో విజృంభణ తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

- కొనసాగుతున్న కందుల సేవా కార్యక్రమాలు
- నవ వధువుకు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు అందజేత



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 05 :** ఆ పేరు వినగానే ఆయనను ప్రత్యక్షంగా చూసిన వారికి నీతి, నిజాయితీ, క్రమశిక్షణ, సేవాగుణం, దయాగుణం, ప్రేమ, సహనం, మనుషుల్ని మనుషులుగా ప్రేమించడం లాంటి సుగుణాలు గుర్తుకొస్తాయి.ఆయనే విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు.

ఏనాడు స్వలాభం కోసం ఆశించకుండా పేద ప్రజలకు నిస్వార్థ సేవలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందు ఉంటారు.సేవే ఊపిరిగా తన ప్రయాణం కొనసాగిస్తున్న ఆయన ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు.

ఈ క్రమంలోనే ఆయన 32 వ వార్డు భీమ్ నగర్ ప్రాంతానికి చెందిన నవ వధువు భవానికి బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమ అందజేశారు.ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పూర్తి సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే సహకారం ఇప్పటికే కొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు.

మరి కొన్ని పనుల దశలో ఉన్నాయని వెల్లడించారు.

రాజకీయాలకతీతంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ప్రజలందరికీ సేవ చేయాలని సంకల్పంతో తాను ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

ఎక్కడ సమస్య ఉంటే ఆ సమస్యను పరిష్కరించేందుకు తాను అక్కడ ఉంటానని చెప్పారు.ప్రజలకు సేవ చేసేందుకే తాను ప్రజా జీవితంలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా తన సేవలు కొనసాగుతాయని వెల్లడించారు.

తాను చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో

అన్నపూర్ణ , విజత , సీతారామయ్య. కె.కుమారి , పినిపిల్లి రాజు , కాంతారావు , రాజు , పద్మ , సింహాచలం , శ్రావణి , రాంబాబు , జానకీ , శ్రీదేవి , కుమారి , కందుల కేదార్నాథ్ , కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్),మే 05,** ఇల్లందు ఆర్టీసీ డిపోలో నూతన బస్ సర్వీస్ లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. రెండు బస్సు సర్వీసులు సోమవారం ప్రారంభించారు. ఒక బస్సు కొత్తగూడెం, పాల్వంచ మీదుగా మణుగూరుకు. మరో బస్సు కొత్తగూడెం మీదుగా సత్తుపల్లి వరకు నడపనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ని ఆర్టీసీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో మేనేజర్, డిపో కంట్రోలర్, ఆర్టీసీ సిబ్బంది, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, యువజన నాయకులు, ఐ ఎన్ టి సి నాయకులు, యువజన విభాగం, మహిళా కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ మున్సిపల్ పరిధిలో బైలర్ మిల్ లో మంటలు సెగ సెగా.......

**సి కే న్యూస్:**పెబ్బేరు మున్సిపాలిటీ బైపాస్ దగ్గర ఉన్న సాయి గోపాల ఇండో టెక్ ప్లాంట్ బైలర్ మిల్ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగినది. మంటలు అదుపు చేయడానికి , కొత్తకోట , వనపర్తి అగ్నిమాపక సిబ్బంది, పోలీస్ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది ప్రయత్నించడం జరుగుతుంది.



ఆస్తి నష్టం సుమారు ఒక కోటి రూపాయలు ఉండొచ్చు అని అంచనా ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయం సహాసోపేత నిర్ణయం.

- దేశవ్యాప్తంగా కులగణన నిర్ణయం... సాహసోపేతం.
- బీజేపీ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడుపెల్లి గ్రామం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం...



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** రాష్ట్ర డ్రైవర్ల సంఘ ఎన్నికలు నిర్వహించడం జరిగినది ఎన్నికల నిర్వహించుటకు ఎన్నికల అధికారిగా. అసిస్టెంట్ రిజిస్టర్ ఎలక్షన్ ఆఫీసర్ గా హీలావత్ అంజియా.. సంగారెడ్డి జిల్లా. నుంచి ఎన్నికలు నిర్వహించడం జరిగినది. ఎన్నికలలో ఎండి జాంగిర్ అలీ నల్గొండ.సంగారెడ్డి నుంచి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఖమ్మం నుంచి . కె.వెంకటేశ్వర్లు నామినేషన్ వేయడం జరిగింది. నామినేషన్ అనంతరం వెంకటేశ్వర్లు మల్లేష్ గౌడ్ విత్ డ్రా.కావడం గా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎండి జహంగీర్ అలీ. గారిని రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల. కేంద్ర సంఘం అధ్యక్షులుగా ఎన్నికగావడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు ఎండి జాంగిర్ అలీ సోమవారం నాడు ఖమ్మంలో ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరం తెలంగాణ ప్రభుత్వం డ్రైవర్ల సంఘ భవనంలో మీడియా సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డ్రైవర్ల కేంద్రం. సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రాష్ట్ర కేంద్ర సంఘం ఎండి జహంగీర్ అలీ మాట్లాడుతూ ముందుగా ఖమ్మం జిల్లా డ్రైవర్ల అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం నేను ఇక ముందు అన్ని జిల్లాల్లోని పర్యటించి ఎన్నికలు జరపడం జరుగుతుంది మరియు గతంలో కొన్ని జిల్లాలో జరిగిన అవకతవకలను మరియు వారిపై క్రిమినల్ కేసులు గాని సివిల్ కేసులు కానీ వేస్తూ. వారి దగ్గర నుండి సంఘం డబ్బులు రికవరీ చేస్తూ వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడం పడుతుంది అని ఈ మీడియా సమావేశంలో తెలియజేయడం జరిగింది. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎండి జహంగీర్ అలీ.. ఖమ్మం జిల్లా నుంచి. జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు .. హౌస్ బిల్లింగ్ సొసైటీ చైర్మన్ ఎండి సలీం . జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు దాసరి . జిల్లా వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి గంగన్న , అధ్యక్షులు జి నాగరాజు. టౌన్ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి . జిల్లా ప్రచార కార్యదర్శి గొల్లపూడి సుధాకర్ . మిగతా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఆత్మీయ సమ్మేళన తీపి జ్ఞాపకాలు

- 20 ఏళ్లకు కలుసుకోవడం చాలా సంతోషం..
- ఆత్మీయ సమ్మేళనం అనుబంధానికి బలోపేతం..

**మే 05 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ఆత్మీయ సమ్మేళనంలో 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు మాకు ఎంతో సంతోషంగ ఉంది, అప్పుడు చదువుకున్న సమయంలో తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉపాధ్యాయులతో కలిసి మెలిసి ఉంటూ కాలం గడిచిన కొద్ది రోజులు గడుస్తేనే ఉన్నాయి, అన్నారు చేగుంట మండల్ చందాయిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు అప్పటి చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకుంటూ వారి తీపి జ్ఞాపకాలను ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 20 సంవత్సరాలకు కలుసుకోవడం చాలా సంతోషంగా ఆనందంగా ఉందని అన్నారు. మండలం నుండి ఎన్నో గ్రామాలలో నుండి వచ్చి ఇక్కడ ఆరవ తరగతిలో ఈ పాఠశాలలో చేరి పదవ తరగతి వరకు ఎన్నో సంఘటనలు ఉపాధ్యాయులు మాకు గురువులుగా తల్లిదండ్రులుగా మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య సంబంధాన్ని బలోపేతం చేసుకోవడానికి విద్యార్థులకు భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అందరూ ఒకరికొకరు కలిసికట్టుగా ఈ సమ్మెలనం ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా కప్పీ ఘనంగా సన్మానం చేశారు.



## సహజ సిద్ధమైన మామిడి పండ్లను విక్రయించాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొనుగోలుదారులకు కార్బోరహిత మామిడి పండ్లను అందించాలి.
- ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లోని మామిడి పండ్ల స్టాల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -05 :** రైతులు, వినియోగదారులు మామిడి పండ్ల మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం నగరం లోని పెవిలియన్ గ్రౌండ్ లో కార్బైడ్ రహిత మామిడి పండ్ల మేళా స్టాల్ ను జిల్లా సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాకులు బాణోత్ లక్ష్మణ్ నాయక్ తో కలెక్టర్ ముచ్చటించారు. గత 13 సంవత్సరాలుగా మామిడి పండ్లను నేరుగా అమ్ముతున్నానని, ముందుగా ఒకడిగా మొదలు పెట్టి నేను 10 మందికి పని కల్పించి వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. ప్రజల నమ్మకం తో కార్బైడ్ రహిత పండ్లలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ పలు రకాల మామి పండ్లలను అమ్మడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ చొరవతో ప్రత్యేకంగా రోటరీనగర్ లో మామిడి పండ్ల మార్కెట్ రావడం తో అక్కడ కూడా ఒక స్టాల్ ఏర్పాటు చేశామని రైతు లక్ష్మణ్ నాయక్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నమని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు.





రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.

మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అకుంఠిత దీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఐదుగురు స్టూడెంట్స్ కి మీ...పరిజ్ఞానాన్ని పంచి ఉన్నతులను చేయండి..
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను అభినందించిన జిల్లా కలెక్టర్.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -5:** విద్యార్థులు ఉన్నతంగా ఆలోచించి, అకుంఠిత దీక్షతో, విద్యతో పాటు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఇటీవల పదో తరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ లు సాధించిన విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కాసేపు ముచ్చటించారు. భవిష్యత్ లో మీరు ఏమీ కావాలనుకుంటున్నారని జిల్లా కలెక్టర్ వారి మాటల్లోనే అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా మీరు ఎంతగానో శ్రమ చేస్తే కానీ ఈ స్థాయికి రావడం జరిగిందని, ప్రస్తుతం విద్యలో వెనుకబడిన విద్యార్థులకు విద్యా మెళకువలను నేర్పుతూ ఐదుగురు విద్యార్థులను చైతన్యవంతులను చేసి మరల తన వద్దకు వచ్చి ఆ ఐదుగురిని స్టూడెంట్స్ ను తనకు చూపాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజను మీరు ఆదర్శంగా తీసుకొని విద్యా రంగంలో మరింత ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థలో తాము సభ్యత్వం పొందామని, తమను విష్ చేయండి... బ్లెస్ చేయండి... గైడ్ చేయండి... మీరే... మాకు.. రోల్ మోడల్... అంటూ... జిల్లా కలెక్టర్ తో విద్యార్థులు సంభాషించారు. ఏ రంగంలో నైనా కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమవుతుందని, మీరు కన్న కలలను సాకారం చేసుకునేందుకు శ్రమించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముగ్గురు టాపర్స్ భువన శ్రీ, శిరీష, శ్రీజలను శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించారు.

ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక బాధ్యులు డాక్టర్ నజీర్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలి
- పిల్లలకు ఆహ్లాదం పంచేలా బాలలసదనం సుందరీకరణ
- బాలలసదనం అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -05:** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టర్ బాలలసదనం ను సందర్శించారు. ప్రభుత్వ విద్యలో వివిధ తరగతుల పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన బాలల సదనం పిల్లలను కలెక్టర్ అభినందించారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అన్ని రంగాలలో గొప్ప స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సమ్మర్ విడిదికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం బాలల సదనం సుందరీకరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవనాలకు వాల్ పెయింటింగ్, స్థలం చదును, శిధిలమైన గదుల తొలగింపు వలన సువిశాలమైన ప్లే గ్రౌండ్ రావడంతో ఏర్పాటు చేసిన షటిల్ కోర్టులను పరిశీలించారు. భవనాలకు పిల్లల మనస్సు ప్రశాంతంగా ఉండే చిత్రాలను చిత్రీకరించాలని, ఏసీ పనులను, మొక్కల పెంపు, గ్రీనరి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఇఇ కృష్ణ లాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-5:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.

హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.

గార్లపాడులో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (67) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో బోనకల్ మండల తహసీల్దార్ ఏ. పున్నంచందర్, ఆర్ఐ మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ......

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్కెట్ డిమాండ్ అనుగుణంగా సాగు చేస్తేనే రైతులకు మేలు
- వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం
- రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ రఘునాథ పాలెం, మే -05:**
విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు.
నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. దేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు.
మనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు.
చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు.
ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.
ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు.
మార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు.
రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు.
దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.
అనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు.
ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాధపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మే 6న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ ....

### ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -5:** డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-%×%, ఖమ్మం %-××%, సత్తుపల్లి లకు సంబంధించిన వివిధ గంజాయి/డ్రగ్స్ కేసులలో పట్టుబడిన (18) ద్విచక్ర వాహనాలను మే 6న ఉదయం 11.00 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఖమ్మం-%×%, టీడీపీ ఆఫీస్ రోడ్, ఖమ్మం నందు "ఎక్కడ ఉంది అలాగే" పద్ధతిలో వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఆసక్తి గల వారు ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-%×% నందు గల వాహనాలను పరిశీలించి వేలంలో ఈఎండి ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని, వేలంలో వాహనం పొందిన వారు మొత్తం డబ్బులు జి.ఎస్.టి.తో కలిపి చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో వాహనం పొందని వారికి వేలం తర్వాత వారు కట్టిన ఈఎండి తిరిగి చెల్లించబడుతుందని, నిబందనలకు సంబంధించి తుది నిర్ణయం డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారిదని డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంత్రుల పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వివిధ అభివద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన కార్యక్రమాలు
- గవర్నమెంట్ హాస్పిటల్, రఘునాధపాలెం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే – 05:** మంత్రుల పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.
సోమవారం జిల్లా కలెక్టర్, రఘునాధపాలెం వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ ప్రదేశంను పరిశీలించారు.
ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపనకు రాష్ట్ర మంత్రులు విచ్చేయనున్నారని, అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.
రాబోయే రోజుల్లో మెడికల్ విద్యార్థుల అవసరాల దృష్టా నూతన వైద్య కళాశాల భవన నిర్మాణం కోసం రఘునాధపాలెం వద్ద భవన నిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మంత్రులతో శంకుస్థాపనకు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, సభా స్థలి, సౌండ్ సిస్టం, ప్రజలకు సరిపడా కుర్చీలు, టెంట్, సభా వేదిక ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నూతన భవనాలకు శంకుస్థాపన పూర్తిచేసిన తర్వాత కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.
అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, దోబీ మిషనరీస్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, మెడికల్ కళాశాల బాలుర వసతిగృహం, ఎంసిహెచ్, యునాని, ఆయుర్వేద వైద్యశాల, ఓపి, మార్చురీ పక్కనున్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.
దవాఖానకు వచ్చే వాహనాల పార్కింగ్, హాస్పిటల్ ప్రధాన గేట్, బయట వాహనాల రద్దీ నియంత్రణ, ప్రధాన మార్గం విషయమై కలెక్టర్ చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు, సౌకర్యాలు, నిర్వహణ గురించి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో నిర్వహణ పక్కాగా ఉండాలని తెలిపారు.
టూ వీలర్, కార్ల పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఆస్పత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఆసుపత్రికి వచ్చిన రోగులు వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా సూచికలు ప్రదర్శించాలని అన్నారు. టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు.
కలెక్టర్ తనిఖీ సందర్భంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజేశ్వర రావు, సహాయ మున్సిపల్ కమీషనర్ షఫీయుల్లా, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మే 16 వరకు బోనకల్ మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహణ...

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**

**2 బృందాలతో 22 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం , మే -5:** ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం పైలెట్ ప్రాజెక్టు క్రింద జిల్లాలోని బోనకల్ మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు మే 16 వరకు నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించిందని అదనపు కలెక్టర్ తెలిపారు.
జిల్లాలో 2 బృందాలను ఏర్పాటు చేసి 22 గ్రామ పంచాయతీలలో ఒక రోజు చొప్పున ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెవెన్యూ సదస్సు జరిగేలా షెడ్యూల్ రూపొందించడం జరిగిందని అన్నారు.
బోనకల్ తహసిల్దార్ ఏ. పున్నం చందర్ ఆధ్వర్యంలోని టీం -1 మే 5న గార్లపాడు లో రెవెన్యూ సదస్సు నిర్వహించగా, మే 6న తూటికుంట్ల, మే 7న రామాపురం, మే 8న బోనకల్, మే 9న చొప్పకట్లపాలెం, మే 10న చిరునోముల, మే 11న ఎల్ గోవిందాపురం, మే 12న లక్ష్మీపురం, మే 13న రవినూతల, మే 14న ముష్టికుంట్ల, మే 15న ఆళ్లపాడు, మే 16న గోవిందాపురం ఏ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.
మధిర తహసిల్దార్ ఆర్. రాంబాబు ఆధ్వర్యంలో టీం-2 మే 6న సీతానగరం, మే 7న జానకిపురం, మే 8న పెద్దబీరవల్లి, మే 9న నారాయణపురం, మే 10న మోటమర్రి, మే 11న కలకోట, మే 12న రాయన్న పేట, మే 13న రాపల్లి, మే 14న బ్రాహ్మణ పల్లి, మే 15న చిన్నబీరవెల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు.
గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సర్వీసులు జరుగుతాయని, బోనకల్, ఎల్ గోవిందాపురం, ముష్టికుంట్ల, రవినూతాలా, రాయన్నపేట, చిన్నబీరవల్లి గ్రామాలలో మాత్రం రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు.
భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారంపై బోనకల్ మండలంలోని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని, బోనకల్ మండలంలో భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులలో పాల్గొని దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 5.** కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ పౌరాణికంలోనిరామాయణంలో రాముడి పాత్ర అంత కల్పితం అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాహుల్ మానసిక పరిపక్వతకు నిదర్శనం అని బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి ,విమర్శించారు.
హిందుత్వాన్ని విమర్శించడమే లక్ష్యంగ చేసుకున్న రాహుల్ ఇస్లాం, క్రైస్తవంలో ఉన్న లొసుగుల గురించి ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు.మొన్నటికి మొన్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తే నరేంద్ర మోడీ తలదించుకుని వచ్చారని ఆయన స్థానంలో నెహ్రూ ఉంటే ఆ పని చేసేవాడు కాదని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు భారతదేశ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని భారత సమాజానికి రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని అన్నారు.
దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా మాట్లాడడం రాహుల్ కు అలవాటేనని గతంలో కూడా విదేశీ గడ్డపై చాలాసార్లు దేశానికి వ్యతిరేకంగా మాట్లాడి భారతదేశంలో ఎవరికి రక్షణ లేదని హిందూ దేవిదేవతలు హింసావాదులని అందుకే వారి చేతుల్లో మారణాయుధాలైన శంఖు, చక్రం, గదా, త్రిషూలం లాంటి ఆయుధాలు ఉంటాయని నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటాడు అని అసలు భరతమాత అంటే ఎవరు అసలు భారతమాత ఉందా అని ప్రశ్నించిన రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అన్నారు.భారతమాత అంటే ఎవరని నూట నలభై కోట్ల ప్రజానీకాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీ సోనియా గాంధీని అవమానించినట్టేనని అన్నారు.రాహుల్ గాంధీకి మన విదేశాంగ విధానంపై దేశ చరిత్రపై ఎలాంటి అవగాహన ప్రపంచానికే మోదీ పెద్దన్న అని అమెరికా అధ్యక్షులు చేసిన వ్యాఖ్యలు రాహుల్ గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రపంచ వేదికపై చాలా దేశాల అధ్యక్షులు నరేంద్ర మోడీకి పాదాభివందనం చేసిన విషయం రాహుల్ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడే కమ్యూనిస్టు సోవియట్ చైనాతో అంటకాగడం వల్లే అమెరికా భారత్ కు దూరమై పాకిస్తాన్ కు అండగా నిలిచింది అన్నారు.నెహ్రూ కాలంలో చైనా టిబెట్టును ఆక్రమించుకోవడాన్ని సమర్థించి మరోవైపు దలైలామాకు భారత్లో ఆశ్రయం ఇవ్వడాన్ని ఆగ్రహించిన చైనా భారతదేశం మీద దండయాత్ర చేసి లడక్ లోని అక్సాయిచిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుందని నెహ్రూ వైఫల్యం వల్లనే చైనాతో జరిగిన యుద్ధంలో భారత్ ఓటమిపాలు అయిందని అంతేకాకుండా మన భూభాగాన్ని కోల్పోయామని అన్నారు. కానీ మోడీ వైఫల్యం వల్లనే చైనా మన భారత భూభాగాన్ని ఆక్రమించిందని అందమైన అబద్ధాలు చెప్పుతూ దేశం పరువు తీస్తున్న రాజకీయ పరిపక్వతలేని రాజకీయ అజ్ఞాని రాహుల్ అని అందుకే కాంగ్రెస్ ముక్త్ భారత్ అనే నినాదంతో ముందుకెల్లి భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని దీనికోసం అందరం ఏకం అవ్వాలని పిలుపునిచ్చారు. .

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి....

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -5:**
ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు.
రఘునాధపాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ నందు చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.
వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్థులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.
ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఆర్ ఓ, ఎమ్ పి డి ఓ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం..

**అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ..**



**సికె న్యూస్ ప్రతినిధి** :సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం -సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం ఎం ఆర్ ఓ, ఎమ్ పి డి ఓ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .....తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న, త్వరలో ప్రవేశపెట్టనున్న పథకాలు పై అధికారులు తో సమీక్షా సమావేశం నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ .. సత్తుపల్లి మండలం అండ్ వేంసూరు మండలం లో గ్రామ, గ్రామాన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు పై మరియు వరి కొనుగోలు కేంద్రం, రేషన్ కార్డు లు, రేషన్ సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం, ఉపాధి హామీ కూలీలు గురించి ఈ సమావేశం లో చర్చించారు.... వరి కొనుగోలు కేంద్రం ం సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం లో ప్రభుత్వం రైతు ల నుండి వరి కొనుగోలు చేసిన, చేస్తున్న వివరాలు సంబంధిత అధికారులు ద్వారా వివరాలు తెలుసుకున్నారు... కొన్ని, కొన్ని చోట్ల రైతులు ఇబ్బంది పడుతున్న సంఘటనలు గురించి అధికారులు తో మాట్లాడారు.. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో వరి కొనుగోలు కేంద్రం లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి అని, ఖమ్మం కలెక్టర్ తో రైతుల సమస్యలు గురించి మాట్లాడి ప్రభుత్వం ద్వారా పూర్తి సహకారం అందిస్తాము అని తెలిపారు... ధాన్యం కొనుగోలు రవాణా కు వెంటనే కాంట్రాక్టర్ తో మాట్లాడి ఇంకా లోడింగ్ కు లారీలు మాట్లాడాలి అని అధికారులు కు తెలిపారు. రేషన్ షాపులు ప్రతి రేషన్ షాప్ లో గతం లో మిగిలిన రేషన్ స్టాక్ బియ్యం వివరాలు సేకరించి వాటిని సంబంధిత అధికారులకు ఆ బియ్యం అందించాలి అని అధికారులకు తెలిపారు..గత నేల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలు కోసం అందిస్తున్న సన్న బియ్యం ఒక్క గింజ కూడా దగా కాకూడదు అని, ప్రతి నేల రేషన్ డీలర్లు నుండి స్టాక్ వివరాలు సేకరించాలి అని అధికారులకు ఆదేశించారు.. ఎవరైనా రేషన్ డీలర్లు రేషన్ బియ్యం ను అమ్ముకున్నట్లు తెలిస్తే ఉపేక్షించిదే లేదు అని తెలిపారు... తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న రేషన్ కార్డ్ లు గురించి వాటి ద్వారా గత నెలలో లబ్ధిదారులు కు అందిన రేషన్ సన్న బియ్యం గురించి వివరాలు తెలుసుకున్నారు.. ప్రజా పాలనలో మరియు మీ సేవా సెంటర్ రేషన్ కార్డులు గురించి లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తు లు గురించి వివరాలు సేకరించారు... కొంతమంది అనర్హులు అని రేషన్ కార్డ్ నాన్ ఎలిజిబుల్ లిస్ట్ గురించి వివరాలు ఇవ్వాలి అని అధికారులు కు తెలిపారు... అనర్హులు లిస్ట్ కూడా మళ్ళీ పరిశీలించి అర్హత ఉంటే రేషన్ కార్డ్ లు ఇవ్వటం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.. జూన్ 2 వ తారీకు రేషన్ కార్డ్ లను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వటం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద వాడి ఇంటి కళ నెరవేరుస్తుంది. అధికారులు లబ్ధిదారులకు అండగా ఉండండి. ప్రతి గ్రామంలో, పట్టణం లో ఇందిరమ్మ కమిటీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక మరియు నిర్మాణం జరుగుతుంది కావునా అధికారులు, ఇందిరమ్మ కమిటీ సమన్వయం తో కలిసి పని చెయ్యండి అని తెలిపిన ఎమ్మెల్యే ..రాజీవ్ యువ వికాస్ రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం లో ఆన్లైన్ చేసుకున్న వారి వివరాలు తెలుసుకున్నారు.. కార్పొరేషన్ ద్వారా ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ఆన్లైన్ వివరాలు తెలుసుకొని, లబ్ధిదారులు ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలి అని అధికారులకు ఆదేశించారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ ద్వారా అందించనున్న ఆర్థిక సహకారం ద్వారా సత్తుపల్లి నియోజకవర్గం లో వేలాది మంది కుటుంబాల్లో ఆనందోత్సాహం... వారి సొంత కాళ్ళ మీద వాళ్ళు నిలబడి వ్యాపార రాబడి ప్రగతి సాదించాలి అని ముఖ్య మంత్రి రేవంత్ లక్ష్యం అని ఎమ్మెల్యే తెలిపారు.. ఉపాధి హామీ కూలీలు- గ్రామ, గ్రామాన పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలు వివరాలు తెలుసుకున్నారు.. ఉపాధి హామీ కూలీల ప్రస్తుత సమస్యలు గురించి అధికారులు తో చర్చించారు.. పని సమయాల్లో కూలీలకు చేయవలిసిన ఏర్పాట్లు గురించి అధికారులకు తెలిపారు... త్రాగునిరు, ఫస్ట్ ఎయిడ్, టెంట్ గురించి చర్చించి వాటిని పని ప్రదేశాల్లో ఏర్పాటు చెయ్యాలి అని ఎమ్మెల్యే తెలిపారు.. పని చేసిన డబ్బులు బకాయిలు ఉంచకుండా డబ్బులు అకౌంట్ లో వేపించాలి అని తెలిపారు.. గ్రామ అభివృద్ధి మరియు సమస్యలు- సెక్రటరీ లు గ్రామ అభివృద్ధి, సమస్యలు పైప్రత్యేక ద్రుష్టి సారించి ప్రభుత్వ అభివృద్ధి. లక్ష్యం కు సహకరించాలి అని గ్రామాల్లో నాయకులతో కలిసి పని చెయ్యాలి అని ఎమ్మెల్యే తెలిపారు... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , పొంగులేటి , తుమ్మల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని ప్రభుత్వ అధికారులు, మనం అందరం ప్రజలకు చెరువుగా ఉండి అభివృద్ధి లో భాగం కావాలి అని తెలియజేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అర్హులు గల లబ్ధిదారులు అందాలి అని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి చోటు లేదు అని, ప్రభుత్వం కు ఎటువంటి మచ్చ తీసుకురావద్దు అని సమీక్షా సమావేశం లో చర్చించారు.

# రిపోర్టర్ రిషికి టీడబ్ల్యూజేఎఫ్ నేతల పరామర్శ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** చింతకాని మండలం లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆంధ్రజ్యోతి దినపత్రిక రిపోర్టర్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు రిషిని ఫెడరేషన్ నేతలు సోమవారం పరామర్శించారు. ఖమ్మంలోని జాబిశెట్టి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రిషి ని, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. తొలుత ఆరాధ్య హాస్పిటల్ లో వైద్య సేవలు అందుతుండగా అక్కడికీ వెళ్లారు. రిషీతో పాటు కారులో ప్రయాణిస్తూ ఈ ప్రమాదంలో మృతిచెందిన అతని బావమరిది కుటుంబ సభ్యులను సైతం ఓదార్చారు. రిషీని మెరుగైన చికిత్సల కోసం హైదరాబాదు యశోద ఆస్పత్రికి తీసుకెళ్లేంత వరకూ ఆంధ్రజ్యోతి స్టాఫ్ రిపోర్టర్, టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తాళ్ళూరి రమేష్ దగ్గరుండి పనులు చక్కదిద్దారు. రమేష్ వెంట టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు దువ్వా సాగర్, యెగినాటి మాధవరావు, ఆవుల శ్రీనివాస్, ఎన్. మధుశ్రీ, ఆంధ్రజ్యోతి సబ్ ఎడిటర్ కాంకూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి

- నాయి బ్రాహ్మణుల కు రుణాలు రాయితీలు కల్పించాలి
- కులవృత్తులను కాపాడాలి
- నాయి బ్రాహ్మణుల కు పేటెంట్ హక్కులు కల్పించాలి
- నాయి బ్రాహ్మణుల ప్రదర్శన
- అంబేద్కర్ కు వినతి పత్రం
- వినూత్నంగా కటింగ్ చేస్తూ నిరసన
- అసిస్టెంట్ కలెక్టర్ కు వినతి పత్రం
- ధర్నా చౌక్ లో సభ




**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం మే 5 :** తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్న కార్పొరేట్ సెలూన్లను వెంటనే మూసివేయాలని , నాయి బ్రాహ్మణుల ను వృతి భివృద్ధి పరంగా రుణాలు , రాయితీలను అందజేయాలని , దెబ్బతింటున్నవృత్తులను కాపాడాలని కోరుతూ ఖమ్మం నగరంలో సోమవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించి , ధర్నా చౌక్ లో నిరసన సభ తలపెట్టారు . అంతకుముందు పెవెలియన్ గ్రౌండ్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాదయాత్ర నిర్వహించి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు . ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ ల వ్యవస్థకు వ్యతిరేకంగా కటింగ్ చేస్తూ వినూత్న నిరసన ప్రకటించారు . అనంతరం ధర్నా చౌక్ లో జరిగిన నిరసన సభ ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సంఘం అధ్యక్షులు ఎలమందల జగదీష్ నాయి మాట్లాడారు. వేలాది మంది నాయి బ్రాహ్మణులు శతాబ్దాల నుండి కులవృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని , కార్పొరేట్ సెలూన్ల కారణంగా వారి జీవనోపాధి కోల్పోయే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తి పై వారికే పేటెంట్ హక్కు కల్పించి , ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. అదేవిధంగా వృత్తిదారులకు రుణాలు , రాయితీలు కల్పించాలి , పదిలక్షల రూపాయల మేరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడా పెట్టుబడి దారులు , కార్పొరేట్ సంస్థలు ఏర్పాటు చేస్తున్న సెలూన్ లను మూసి వేసేవరకు పోరాటం ఆగదని తెలిపారు. ధర్నాకు సిపిఐ , టిఆర్ఎస్ , బిజెపి , ప్రజా పంథా మాస్ లైన్ వంటి పార్టీలతోపాటు వివిధ కుల ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొని , మద్దతు ప్రకటించారు. బిజెపి నుండి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. వారి కులవృత్తిపై వారికే పేటెంట్ హక్కు ఉండే విధంగా తమ పార్టీ కృషి చేస్తుందని హామీని ఇచ్చారు. టిఆర్ఎస్ నాయకుడు మురళీకృష్ణ మాట్లాడుతూ మేడిన్ ఇండియా , మేకింగ్ ఇండియా అంటూ నినాదాలు ఇచ్చే పాలకులు నాయి బ్రాహ్మణుల కులవృత్తి దెబ్బ తినకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తమ వంతు మద్దతు , సహకారం ఉంటుందన్నారు. సిపిఐ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ సకల కుల వృత్తులను దెబ్బతీస్తుందని , కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా సంఘటిత పోరాటాలు చేయాలని తెలిపారు. ప్రజా పంథా మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఏ సమయములోనైనా సంఘీభావం ప్రకటించడానికి సిద్ధంగా ఉంటామన్నారు. చాకలి ఎస్సీ సాధన కమిటీ అధ్యక్షురాలు కొత్త కుండ్ల శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు మరి ఎలాంటి వృత్తి పన్నులు లేని కారణంగానే అగ్రవర్ణాలు సైతం నాయి బ్రాహ్మణ కులవృత్తిపై దృష్టి సారించి , కార్పొరేట్ స్థాయి సెలూన్లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేట్ సెలూన్లను మూసివేయాలి అంటే మనం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కులవృత్తుల ఫెడరేషన్లకు నిధులు ఇచ్చి ఆయన వృత్తులపై ఆధారపడ్డ నిరుపేద వర్గాలను ఆదుకోవాలని కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నాయి బ్రాహ్మణులు సమస్యల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. బూర్జువా పార్టీలు , బూర్జువ సంఘాలు మన సమస్యలు పరిష్కరించవని గమనించాలన్నారు. లంబాడి హక్కుల పోరాట సమితి బి నంగారా బేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో నేపథ్యంలో అన్ని రకాల కుల వృత్తులు దెబ్బ తిన్నాయని , మిగిలిన వృత్తుల పరిరక్షణకు కుల ప్రజా సంఘాలతో పాటు ప్రతి ఒక్కరూ సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. మహబూబాబాద్ కు చెందిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు డాక్టర్ దయానంద్ మాట్లాడుతూ దిశా నిర్దేశం చేసే ఖమ్మం నుండి ఇలాంటి ఉద్యమం మొదలుకావటం అభినందనీయమని , దీనిని రాష్ట్రస్థాయిలో విస్తరింప చేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత నాయి బ్రాహ్మణుల కులదైవం ధన్వంతరి కి పూలమాలలు వేసి , ప్రార్థన చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి నాయి బ్రాహ్మణుల డిమాండ్ల తో రూపొందించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలు , ఆయా సంఘాల నాయకులు డాక్టర్ శీలం పాపారావు , సన్నే ఉదయ ప్రతాప్ , ఆవుల అశోక్ , సామాజికవేత్త కొత్తపల్లి రవి ( హైదరాబాద్ ) జిల్లా నాయకులు నగర నాయకులు మండల నాయకులు సంఘ సభ్యులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్ పై చేసిన దాడికి నిరసనగా చేవెళ్ళ లో ర్యాలీ నిర్వహించిన ఫొటోగ్రాఫర్స్

- మన ఫొటోగ్రాఫర్ పై జరిగిన దాడిని ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ఫొటోగ్రాఫర్లు సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నందుకు ప్రతి ఒక్కరికి రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు
- నిందితులను కఠినంగా శిక్షించాలి
- చేవెళ్ల ఫంక్షన్ హాల్ లో ఫొటోగ్రాఫర్ పై దాడిని ఖండించిన రాష్ట్ర ఫొటోగ్రాఫర్ సంక్షేమం సంఘం అధ్యక్షుడు హుస్సేన్



**సి కే న్యూస్ షాద్ నగర్:మే 5**:రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని సి హెచ్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఓ పెండ్లిలో ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీస్తుండగా స్టేజ్ పై నిలుచని ఉన్నవారిని తమ ఫోన్ లో ఫోటో తీయలేదని ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన సంఘటన చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని జాల్ల గూడెం గ్రామానికి చెందిన పదిమంది యువకులు ఫోటోగ్రాఫర్ రాజు మధు శ్రీకాంత్ పై విచక్షణ రైతంగా దాడి చేశారు. తీవ్ర రక్తస్రావము కాగా దగ్గరలో ఉన్న ప్రాథమిక చికిత్స కొరకు చేవెళ్లలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం.

అక్కడి నుండి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.రంగారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు లింగాల శివలింగం గౌడ్ మాట్లాడుతూ. ఎంతోమంది ఫోటోగ్రాఫర్స్ వారి వృత్తి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. ఇటువంటి దాడులను ఎక్కడ జరగకుండా అరికట్టాలని జిల్లా సంబంధించిన ఫోటోగ్రాఫర్స్ భారీ నిరసన ర్యాలీ చేవెళ్ళ మున్సిపాలిటీలో లో చేపట్టడం జరిగింది.

ఫోటోగ్రాఫర్స్ ఫోన్ లో ఫోటోలు తీయకపోతే ఈ దాడిని చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

ఇలాంటి ఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి ఇకముందు ఇలాంటి దాడులు జరుగుతే ఊరుకునేది లేదు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని లింగం గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలోని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, శేఖర్ గౌడ్, జిల్లా సభ్యులు, చేవెళ్ల ఫోటోగ్రఫీ సభ్యులు వివిధ జిల్లాల నుంచి మండలాల నుంచి వచ్చినటువంటి ఫోటోగ్రఫీ సంక్షేమం సంఘం సభ్యులు అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

**రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్: మే 5 :** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని కోనాయిపల్లి సంతాపూర్ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కొంతమంది లీడర్లు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి హెచ్చరించారు బిజెపి పార్టీపై మరి హిందువులపై చేసిన వ్యాఖ్యలు సరి కాదని,నేడు బిజెపి పార్టీ గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు,నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని రాజకీయంగా ఓడగోట్టి ప్రజా క్షేత్రంలో అవమానించిన పార్టీ ఈ కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ప్రజల్లోకి రావడం సిగ్గుండాలి అని కూడా వ్యక్తం చేశారు.పహాల్గమ్ లో టెర్రరిస్టులు కేవలం హిందువులను చంపారు దానిపై స్పందించని మీరు హిందువులగురించి మాట్లాడే ముందు ఇకనైనా ఈ కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరిస్తున్నాం

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

**-ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్ధిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.



CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
6 మే 2025
cknews@gmail.com

Follow: @cknews

## తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సీకే న్యూస్ ప్రతినిధిఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యాలయం దగ్గర తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రావూరి కృష్ణ, పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన సమక్షంలో కేకును కట్ చేశారు . సొంగా రోషన్ , మాట్లాడుతూ రావూరి కృష్ణ , పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేశారు ఆయన పార్టీ అధ్యక్షులుగా ఉన్న టైంలో జంగారెడ్డిగూడెం ,పట్నం లో మంచి మెజారిటీ తీసుకురావడంలో విశేష కృషి చేశారు పార్టీని ముందు తీసుకువెళ్లాలని ఆ భగవంతుడు ఆయనకి ఆయురారోగ్యాలు ఇచ్చి 100 పుట్టినరోజు చేసుకోవాలని ఆశిస్తున్నాను. ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్టా మహేష్ యాదవ్ , రావూరి కృష్ణ కు బొకే ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ ఈ జన్మదినం వేడుకల్లో జనసేన పార్టీ నాయకులు కరాటం రాంబాబు ఎక్స్ ఎమ్మెల్యే గంటా మురళి ,పెనుమర్తి రామకుమార్ ,పరిమి సత్తిపండు, తూటి కొండ రాము, బొబ్బరి రాజ్పాల్ కరటూరి రమాదేవి నంబూరు రామచంద్ర రాజు ,వలవల తాతాజీ కొప్పాక శ్రీనివాస్ , రాజాన పండు ,సాయల సత్యనారాయణ కిలారి సత్యనారాయణ , కొండ్రెడ్డి కిషోర్, గుమ్మడి ప్రసాద్ మహంకాళి రాంబాబు, పాతూర్ అంబేద్కర్ ,అల్లూరి రామకృష్ణ ,బాల చిట్టమ్మ గొల్లపూడి శ్రీదేవి ,పగడం సౌభాగ్యవతి ,నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధికారులు అధికారులు అనధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## భూమి పూజ సందర్భంగా స్థల ప్రాంతాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన....

- ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.



ఎమ్మిగనూరు/మే:-05, సీకే న్యూస్ ప్రతినిధిఎమ్మిగనూరు మండల పరిధిలోని బనవాసి గ్రామంలో జవహర్ నవోదయ విద్యాలయం సమీపంలో మే 6వ తేదీన జరిగే టెక్స్టైల్ పార్క్ భూమి పూజ సందర్భంగా స్థల ప్రాంతాలను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేష ఫణి, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజ రావు, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గ ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్.



దేవనకొండ సీకే న్యూస్ ప్రతినిధికార్మిక వర్గ ఆశాజ్యోతి, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, ప్రపంచ మేధావి, తత్వవేత్త అయిన కారల్ మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు, మండల సహాయ కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, రైతు సంఘం మండల సీనియర్ నాయకులు వై. కండప్ప లు తెలిపారు. కారల్ మార్క్స్ 207 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రను మార్చిన మహా మేధావి, మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, తత్వవేత్త అయిన కారల్ మార్క్స్ ప్రపంచ గతిని మార్చిన మహోన్న వ్యక్తి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శేఖర్,కృష్ణ, వీరాంజనేయులు, నాగేంద్ర, కోదండ, సుబ్బయ్య, రామాంజనేయులు, విద్యార్థి, యువజన సంఘం నాయకులు భాస్కర్, రామంజి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్నవలసదారులను పంపించేయాలి

- సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి
- కార్డన్ సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి
- జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే 5 : జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్ధతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో




అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్డన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025%-%ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌వీఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్ధన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ తదితరులు పాల్గొన్నారు.








## జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట్ గ్రామంలో వార్డుల వారిగా మహిళా కమిటీ నియామకం

సి కే న్యూస్ షాద్ నగర్:మే 5: జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగూడ మండల మహిళ అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో వార్డుల వారిగా మహిళా కమిటీ నియామకం జరిగింది ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు సదర్ శ్రీనివాస్ యాదవ్ యువజన అధ్యక్షులు దేశముని శివ షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ కార్యవర్గ సభ్యులు బోయ కుర్మయ్య చిన్న బాల్రాజ్ ఏ స్రవంతి రాజ్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు జన్మదిన వేడుకలు..





ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సీకే న్యూస్ ప్రతినిధిజంగారెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు అఖిలభారత గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు జన్మదిన వేడుకలు అనేక చోట్ల ఘనంగా, వినూత్నంగా నిర్వహించారు. ముందుగా వేగవరం గ్రామంలో పెద్ద ఎత్తున టిడిపి నేతలు అభిమానులు కూడలిలో చేరి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం జంగారెడ్డిగూడెం లోని అమ్మ ప్రేమ స్వచ్ఛంద సేవా సంస్థ పిల్లల ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి అనంతరం పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేశారు.

అనంతరం కొత్తపల్లి దుబచర్ల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో కోతులకు ఆహారంగా అరటి పండ్లను అందించారు.

అనంతరం శ్రీనివాసపురంలో, గుర్వాయిగూడెంలో టిడిపి శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

అలాగే హైదరాబాద్ లో ఉన్న శేషు గారికి ఫోన్లో ఎమ్మెల్యేలు సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకట రాజు, జిల్లా అధ్యక్షుడు గన్ని ఆంజనేయులు, మాజీ మంత్రి పీతల సుజాత గారు, మాజీ ఎమ్మెల్యే గంట మురళి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర స్థాయిలో ఉన్న అనేక మంది నాయకులు ముఖ్య నేతలు, జిల్లా, నియోజకవర్గ, మండలంలోని నేతలు కార్యకర్తలు ఫోన్ ద్వారా మరియు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈసందర్భంగా రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబొయిన రామలింగేశ్వర రావు ,కుక్కల మాధవరావు, మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో బలమైన గొంతుక దాసరి శేషు అని పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారు, అని ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి ఎన్నో విధాలుగా ఉపయోగపడ్డారని తెలిపారు.

మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డా. దాసరి శేషు అని అన్నారు. భవిష్యత్తులో మెట్ట ప్రాంతం నుంచి మంచి నామినేటెడ్ పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఆయనకు ఆ దేవుడు ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

ఈకార్యక్రమాలలో నేతలు ఆలపాటి రాము, జనసేన జిల్లా కార్యదర్శి గురుజు ఉమా మహేశ్వరి, గొల్లమందల శ్రీనివాస్, సత్యనారాయణ, రాగాని శ్రీను, తడికల దావీదు, సత్తిబాబు, కృష్ణ, బండారు వెంకట్రావు, రొంపిలి శ్రీను, పెంటు సాహెబ్, అనిశెట్టి శ్రీనివాస్, నాగరాజు, నులకని చందు, స్వామి, వీరబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.